ప్రజాశక్తి

సోమవారం 13 మే 2024 8 పేజీలు





శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

బద్ధకం వీడండి..భవిష్యత్తు కోసం..! ఓటేద్దాం కదలిరండి..!!

ఓటు వజ్రాయుధం... ఐదేళ్లకోసారి ప్రభుత్వాన్ని ఎన్నుకోడానికి ఓట్ల పండుగ వస్తుంది.. ప్రస్తుతం జరుగుతోన్న ఎన్నికల్లో చరిత్రలో నిలిచిపోయేలా కనిపిస్తున్నాయి. దేశంలోనే అత్యంత ఖరీదైన ఎన్నికలుగా చరిత్రకెక్కాయి. నేడు ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహించడానికి అధికారులు ఏర్పాట్లు చేశారు. సాయంత్రం 6 గంటలకు పోలింగ్ స్టేషన్‌కు వెళ్లేవారందరికి ఓటు హక్కు వినియోగించుకునేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. జిల్లా వ్యాపితంగా 2470 పోలింకేంద్రాల్లో సుమారు 20,61,822 మంది తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఓటర్లలో చైతన్యం కనిపిస్తోంది. ఇతర ప్రాంతాల్లోని ఓటర్లు వందలాది వాహనాల్లో జిల్లాకు తరలొచ్చారు. అన్ని కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించారు. జిల్లా ఎన్నికల అధికారి హరినారాయణన్ ఎప్పటికప్పుడు ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు 20 వేల మంది పోలింగ్ సిబ్బంది, గ్రామాలకు తరలివెళ్లారు..

- ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్
- సర్వం సిద్ధం
- కేంద్రాల వద్ద 144 సెక్షను అమలు
- ఇతర ప్రాంతాల నుంచి భారీగా ఓటర్లు చైతన్యం

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి :ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనది, కీలకమైనని ప్రస్తుతం జరుగుతోన్న ఎన్నికల్లో టిడిపి, వైసిపి నువ్వా నేనా అన్నట్లు పోటీపడుతున్నాయి. ఇండియా బ్లాక్ అభ్యర్థులు రంగంలో ఉన్నారు. నేడు ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహించడానికి అధికారులు ఏర్పాట్లు చేశారు. ఎండలు తీవ్రంగా ఉండడంతో పోలింగ్ సమయం పొడిగించారు.

2లో



నెల్లూరులో ఇవిఎం డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను పరిశీలిస్తున్న ఎన్నికల అధికారి హరినారాయణన్

వస	నియోజకవర్గం	పురుషులు	స్త్రీలు	మొత్తం
1	కందుకూరు	113224	115729	228979
2	కావలి	117152	121465	238645
3	ఆత్మకూరు	105873	109579	215460
4	కోవూరు	129004	138374	267403
5	నెల్లూరు సిటి	116764	122713	239544
6	నెల్లూరు రూరల్	136691	144237	280948
7	సర్వేపల్లి	112812	119196	232034
8	ఉదయగిరి	120108	121743	241861
9	వెంకటగిరి(3మండలాలు)	57164	59783	116948
మొత్తం		1008792	1052819	2061822

నేడు తుది పోరు

పార్లమెంట్‌కు 14 మంది - అసెంబ్లీకి 115 మంది పోటీ

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నేడు తుది పోరు జరగనుంది. నెల్లూరు పార్లమెంట్‌తోపాటు , ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు 129 మంది పోటీపడుతున్నారు. ఇందులో పార్లమెంట్‌కు 14 మంది, ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు 115 అభ్యర్థులు తమ భవిష్యత్తును తేల్చుకోనున్నారు. ఇండియా కూటమి తరపున కాంగ్రెస్, సిపిఎం, టిడిపి, వైసిపి, ఇండిపెండెంట్లు రంగంలో ఉన్నారు. నెల్లూరు సిటీ, కోవూరు, నెల్లూరు పార్లమెంట్‌కు హోరా హోరిగా పోరు సాగుతోంది. నువ్వా నేనా అన్నట్లు పోటీ నెలకొంది. ఓటర్లు ఎలాంటి తీర్పు ఇస్తారో చూడాలి.

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిది

సార్వత్రిక ఎన్నికలు చివరి దశకు చేరుకన్నాయి. నేడు పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు చేశారు. నెల్లూరు పార్లమెంట్ నుంచి మొత్తం 14 మంది పోటీపడుతున్నారు. ఇందులో ఇండియా కూటమి కాంగ్రెస్ అభ్యర్థి కె. రాజు, టిడిపి నుంచి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, వైసిపి అభ్యర్థి వి.విజయసాయిరెడ్డి మధ్య త్రిముఖ పోటీ నెలకొంది. కందుకూరు నియోజకవర్గంలో మొత్తం 22 మంది పోటీ పడుతున్నారు. టిడిపి నుంచి ఇంటూరు నాగేశ్వరరావు, వైసిపి నుంచి బుర్రా మధుసూధన్‌రావు, కాంగ్రెస్ నుంచి గౌస్‌మొహీద్దీన్ మధ్య ప్రధాన పోటీ నెలకొంది. కావలి నియోజకవర్గంలో 13 మంది అభ్యర్థులు



పోటీపడుతున్నారు ఇందులో వైసిపి నుంచి రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, టిడిపి నుంచి కావ్య కృష్ణారెడ్డి, కాంగ్రెస్ నుంచి పొదలకూరు కళ్యాణ్ , ఇండిపెండెంట్‌గా పసుపులేటి సుధాకర్ మధ్య ప్రధాన పోటీ నెలకొంది. ఆత్మకూరు నియోజవర్గంలో 13 మంది పోటీపడుతున్నారు. వైసిపి మేకపాటి విక్రమ్‌రెడ్డి టిడిపి, ఆనం రామనారాయణరెడ్డి, కాంగ్రెస్ చేవూరు శ్రీధర్‌రెడ్డి మధ్య పోటీ నెలకొంది. నెల్లూరు నగరం నుంచి అత్యధికంగా 15 మంది పోటీలో ఉన్నారు. సిపిఎం నుంచి మూలం రమేష్, టిడిపి పి.నారాయణ, వైసిపి నుంచి ఖలీల్ అహ్మద్ మధ్య ప్రధానమైన పోటీ నెలకొంది. సర్వేపల్లి నుంచి 13 మంది పోటీ పడుతున్నారు ఇందులో టిడిపి నుంచి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, వైసిపి నుంచి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, కాంగ్రెస్ నుంచి పోలా చంద్రశేఖర్ పోటీపడుతున్నారు. ఉదయగిరి అసెంబ్లీ నుంచి 15 మంది పోటీపడుతున్నారు. ఇందులో వైసిపి నుంచి మేకపాటి

2లో

ఎన్నికల విధులకు వెళ్తూ..

రైలు ఢీకొని తల్లీ కొడుకు దుర్మరణం

ప్రజాశక్తి-కావలిరూరల్

ఎన్నికల విధులకు వెళుతూ ట్రైన్ ఢీకొని అంగన్‌వాడీ వర్కర్, ఆమె కొడుకు దుర్మరణం చెందారు. ఈసంఘటన కావలిలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు.. సైదాపురం మండలం, చాగణం గ్రామానికి చెందిన బట్టా సుభాషిణి రాపూరు ప్రాజెక్ట్ చాగణం సెక్టార్లో అంగన్‌వాడీ ఆయగా విధులు నిర్వహిస్తుంది. ఆ మహిళకు కావలిలో ఎన్నికల విధులు కేటాయించడంతో బట్ట సుభాషిని (58)భర్త ప్రకాష్, కొడుకు విజయ్ కుమార్(28) ఉదయం తన స్వస్థలం చాగాణం నుంచి గూడూరు రైలులో బయల్దేరారు. రైలులో కావలికి చేరుకొని ట్రైన్ దిగి రైల్వే ట్రాక్ దాటే క్రమంలో రైలు వస్తుం డడాన్ని గమనించలేదు. దీంతో సుభా షిణి రైల్ ట్రాక్ పైకి పోగా రైలు రావడాన్ని గమ నించిన కుమా రుడు విజయ్ కుమార్ తల్లిని కాపాడబోయి ట్రాక్ పైకి పోవడంతో తల్లి కొడుకులను రైలు ఢీకొంది. దీంతో ఇద్దరు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. రైలు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన తల్లి కొడుకులకు ఒక్కొక్కరికి రూ.50 లక్షలు చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని అంగన్వాడి యూనియన్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఎంతో భవిష్యత్తు ఉన్న ఆమె కుమారుడు విజయ్ కుమార్ అకాల మృతి చెందడం చాలా బాధాకరం వీరికి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం నెల్లూరు జిల్లా కమిటీ సంతాపం తెలియజేసింది. ఈ సంఘటనలో ప్రభుత్వ అధికారులు, కలెక్టర్, ఎన్నికల కమిషన్ ,సంబంధిత రైల్వే శాఖ ,వెంటనే స్పందించి ఒక్కొక్కరికి 50 లక్షల రూ పాయలు ఎక్స్గ్రేషి యా ఇప్పించాలని, ఆ కుటుంబంలో ఒకరికి అంగన్వాడీ వర్కర్ పోస్ట్ ఇవ్వాలని అంగన్ వాడీ వర్కర్స్ యూ నియన్ నెల్లూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వై సుజాతమ్మ ,షేక్ రెహానా బేగం, డిమాండ్ చేశారు.



ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోండి..!

3లో

పోలింగ్ నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు

8లో

ప్రజలకు అందుబాటులో ఫ్యూజ్ ఆఫ్ కాల్

3లో



రూ.3.99లక్షల నగదు స్వాధీనం

ప్రజాశక్తి-నెల్లూరు

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నగదు, మద్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు జిల్లాలోకి ప్రవేశించే అన్ని మార్గాలలో పోలీస్ చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడమే కాకుండా నగరంలోని ప్రధాన కూడళ్ల వద్ద పోలీసు తనిఖీలు ముమ్మరం చేశామని ఎస్‌పి కె.ఆరీఫ్ హఫీజ్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికల కోడ్ అమలులో భాగంగా జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల్లో పోలీసు వాహన తనిఖీల్లో రూ. 3.99,500లు నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. పోలీసు తనిఖీల్లో తగిన రశీదులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న

2లో

వెబ్‌కాస్టింగ్‌తో పోలింగ్ పరిశీలన

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లా వ్యాప్తంగా నేటి నేడు ఉదయం 7 గంటలకు ప్రారంభం కానున్న సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రక్రియను కార్పొరేషన్ కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోలు సెంటర్ నుంచి వెబ్‌కాస్టింగ్ ద్వారా నిశితంగా పరిశీలించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం హరినారాయణన్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను నిశితంగా పరిశీలించారు. వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్ కేంద్రాల్లోని ఏర్పాట్లను పరిశీలించిన ఆయన సిబ్బందికి సలహాలు సూచనలు చేశారు. ఎన్నికలు జరుగుతున్నంత సేపు సి విజిల్, 1950 కాల్ సెంటర్ కు వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిం చేందుకు అన్ని బందాలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఫ్లయ్యింగ్ స్క్వాడ్‌లు, స్టాటిస్టికల్ సర్వెయవల్ టీమ్‌లు నిరంతరం నిఘా వుంచి తనిఖీలు చేపట్టాలన్నారు. సోషల్‌మీడియా, ఎలక్ట్రానిక్‌మీడియాను పరిశీలించాలని, రాజకీయ ప్రకటనలు ప్రసారం కాకుండా చూడాలన్నారు. ఎక్కడ్కెనా ప్రసారం అయితే వెంటనే చర్యలకు ఉపక్రమించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సరళిని



2లో

రూ.3.99లక్షల నగదు స్వాధీనం

మొదటి పేజీ తరువాయి

అనంతసాగరం పరిధిలో రూ.1,40,000/-, దర్గామిట్ట పరిధిలో రూ.29,000, గూడూరు పరిధిలో రూ.1,80,500/- పొదలకూరు పరిధిలో రూ.50,000/- నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అదే విధంగా ఏఎస్‌పేట ప్రాంతంలో 6,ఎఫ్‌జె వాష్ 2100 లీటర్లు ఎస్‌ఈబి డిపిఎల్ 209 మద్యం బాటిల్స్ లను సీజ్ చేశామన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్ళేటప్పుడు రూ.50వేలకు మించినగదు, ఎక్కువ నగలు తీసుకెళ్లొద్దని, ఒకవేళ అవసరాల రీత్యా తీసుకెళ్తే సంబంధిత ఆధారాలు, ధవీకరణ పత్రాలను అధికారులకు చూపించాలి ఉంటుందని ప్రజలకు గుర్తు చేశారు. ఎక్కడైనా ఎన్నికల నియమావళిని అతిక్రమించిన యెడల సి-విజిల్ యాప్ ద్వారా (లేదా) టోల్ ఫ్రీ నంబర్ డయల్ 112 లేదా దగ్గరలోని సంబంధిత పోలీసు స్టేషన్ నందు ఫిర్యాదు చేయవచ్చని, సమాచారం అందజేసిన వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

వెబ్‌కాస్టింగ్‌తో పోలింగ్ పరిశీలన

మొదటి పేజీ తరువాయి

ఎప్పటికప్పుడు వెబ్‌కాస్టింగ్ ద్వారా పరిశీలిస్తూ, ఎక్కడ్కెనా సమస్య తలెత్తితే వెంటనే పరి ష్కరించేలా చర్యలు చేపటా ్టమన్నారు. కమాండ్ కంట్రోలు సెంటర్‌లోని అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వుంటూ పోలింగ్ ప్రక్రి యను ఎప్పటికప్పుడు పరి శీలించాలన్నారు.



నేడు తుదిపోరు

మొదటి పేజీ తరువాయి

రాజగోపాల్‌రెడ్డి, టిడిపి నుంచి కాకర్ల సురేష్, కాంగ్రెస్ నుంచి అనిల్‌కుమార్‌రెడ్డి పోటీపడుతున్నారు. కోవూరు నుంచి 13 మంది పోటీపడుతున్నారు. ఇందులో వైసిపి నుంచి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, టిడిపి నుంచి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, కాంగ్రెస్ నుంచి కిరణకుమార్‌రెడ్డి మధ్య పోటీ నెలకొంది. నెల్లూరు రూరల్ నుంచి టిడిపి అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, వైసిపి నుంచి ఆదాల ప్రభాకర్‌రెడ్డి మధ్య ప్రధాన పోటీ నెలకొంది.

బద్దకం వీడండి..భవిష్యత్తు కోసం..!

ఓటేద్దాం కదలిరండి..!!



నెల్లూరులో ఎన్నికల సమాగ్రి కోసం సిద్ధంగా ఉన్న సిబ్బంది



బస్సుల్లో తమ పోలింగ్ కేంద్రాలకు వెళ్లేందుకు వెళ్తున్న సిబ్బంది

మొదటి పేజీ తరువాయి

ఆదివారం ఉదయం జిల్లాలోని ఎనిమిది నియోజ కవర్గాల్లోని ఈవిఎంల డిస్ట్రి బ్యూషన్ సెంటర్ నుంచి పోలింగ్ సిబ్బంది బస్సుల్లో తమ పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లారు. ఎండలు తీవ్రంగా ఉండడంతో పోలింగ్ కేంద్రాల వద్ద మంచినీరు, షామీనాలు, కుర్చీలు, మరుగుదొడ్లు వసతి కల్పించినట్లు ఎన్నికల అధికారి హరి నారాయణన్ తెలిపారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బంది కలగకుండా నిరంతరం కలెక్టర్, ఎస్‌పి పర్యవేక్షణ చేస్తున్నారు. మరి కొన్ని క్షణాల్లో పోలింగ్ జరగనుంది. ఓటు విలువను తెలుపుతూ అధికారులు విస్తృతమైన ప్రచారం నిర్వహిం చారు. ఓటింగ్ శాతం పెరిగేలా చర్యలు తీసుకున్నారు. జిల్లావ్యాప్తంగా 2470 పోలింగ్ కేంద్రాల్లో, 20,61,822 మంది ఓటర్లు ఉండగా వీరిలో పురుషులు 10,08,792, మహిళలు 10,52,819 మంది, థర్డ్ జండర్ 211 మంది ఉన్నారు. పోలింగ్ విధులకు 2327 మంది పిఒలు, 2327 మంది ఎపిఒలు, ఇతర పోలింగ్ అధికారులు 9308, సెక్టారు అధికారులు 301, మైక్రో అబ్జర్వర్లు 424 మంది మొత్తం 14687 మంది, రిజర్వులో 2823మంది కేటాయించారు. పరోక్షంగా, ప్రత్యక్షంగా ఎన్నికల విధుల్లో సుమారు 20వేల మంది సిబ్బంది పాల్గొం టున్నారు. ఆదివారం సాయంత్రానికి జిల్లాలోని ఎనిమిది నియోజ కవర్గాల్లో తమకు కేటాయించిన కేంద్రాలకు చేరుకున్నారు. ఇందుకోసం 638 వాహనాలను వినియోగించారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లకు సంబంధించి జిల్లావ్యాప్తంగా 1624 మంది 85 సంవత్సరాలు పైబడిన, వికలాంగులు ఇంటి వద్ద ఓటు వినియోగించుకున్నారు. భారీగా ఎన్నికల విధుల్లోని 24047 మంది పోస్టల్ బ్యాలెటు ఓటు వినియోగించుకోగా, 255మంది ఎసెన్షియల్ సర్వీసు ఉద్యోగులు ఓటు వినియోగించుకున్నారు. 75శాతం పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌క్యాస్టింగ్ ఏర్పాటుచేశారు. 450 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ప్రశాంత ఓటింగ్‌కు ప్రత్యేక చర్యలు చేపట్టారు. 144 సెక్షన్ అమలులో ఉంటుందని, గుంపులుగా జనం ఉండకూడదని ఎస్‌పి ఆదేశించారు.

ఒక్కసారి ఆలోచించండి..!

ఓటర్లు ఆలోచించడం లేదు. చదువుకున్న వ్యక్తులు ఓటును నిర్లక్ష్యం చేస్తున్నారు. నెల్లూరు నగరంలో ఇప్పటి వరకు జరిగిన ఎన్నికల్లో కేవలం 50 నుంచి 55 శాతం మంది మాత్రమే ఓటు హక్కు వినియోగించుకున్నారు. నగర వాసులు బయటకొచ్చి ఓట్లు వేయడానకి ముందుకు రావడం లేదు. చెన్నయ్, హైదరాబాద్, బెంగుళూరుతోపాటు విదేశాల్లోని ఓటర్లు జిల్లాకు పరుగులు పెడుతున్నారు. ఓటు హక్కు వినియోగించుకోడానికి సొంత ఖర్చులలో రావడం ఆశ్చర్యం కల్గిస్తోంది. జిల్లా మంచి పరిణామం. ఓటర్లు చైతన్యంతో ఓట్లు వేయాలని అధికారులు కోరుతున్నారు.

కందుకూరులో అల్లరిమూకలు హల్‌చల్



ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు పట్టణంలో రౌడీ మూకలు రెచ్చిపోతున్నాయి. కనిగిరి రోడ్డు లోని ఎల్‌ఐసి ఆఫీస్ ఎదురుగా ఉన్న ఓ బేకరీ వద్ద ఆదివారం దారుణమైన గొడవ జరిగింది. లిఫ్ట్ పని చేయడం లేదని ఓ గుర్తు తెలియని వ్యక్తి యజమానిని అడిగాడు. ఎందుకు పనిచేయడం లేదో తెలియదు అన్నాడు. దీంతో రెచ్చిపోయిన రౌడీ మూకలు కత్తులు, కర్రలతో దాడికి దిగారు. వెనక ముందు చూడకుండా గాయపచ్చారు. రౌడీ మూకల గొడవతో ఆ ప్రాంతం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. అడ్డు తీయండానికి ప్రయత్నించిన వారిపై కూడా దాడికి సిద్ధమయ్యారు. రౌడిల చేతిలో కర్రలు, కత్తులు ఉండడం విశేషం. హఠాత్తుగా జరిగిన ఘర్షణ కు కారణం గంజాయి మత్తులో ఉన్న యువకులు ఒళ్ళు తెలియక చేశారనే చెప్పుకుంటున్నారు.ఇలాంటి ఘర్షణలు కందుకూరు పట్టణంలో గత కొన్ని నెలలుగా జరుగుతున్నాయి. ఇప్పటికి మూడుసార్లు ఈ ఘర్షణలు జరిగాయి. పోలీసులు ఈ రౌడీ మొక్కలను మొగ్గలోనే తుంచి వేయకపోతే అనర్థలు జరిగే ప్రమాదం ఉంది. గతంలో కందుకూరులో అనేక దారు ణాలు జరిగిన విషయం తెలిసిందే. రౌడీ మూకలు చేసిన ఈ గొడవను రాజ కీయంగా వాడుకోవడానికి కూడా కొందరు ప్రయత్నాలు చేయడం విశేషం. ఘర్షణకు కారకులెన వారిని కందుకూరు పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.



కందుకూరులో ఘర్షణకు దిగిన రౌడీ మూకలు



విరాళం అందజేత

ప్రజాశక్తి-కందుకూరు

అంకమ్మ తల్లి ఆలయ మొదటిదశ నిర్మాణం ఎంతో ప్రతిష్టాత్మకంగా శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో పూర్తి చేసుకుంది. రెండవ దశ అనివేటి మండపం నిర్మాణానికి భక్తులు విరాళాలు అందజేస్తున్నారు. ఆదివారం కందుకూరు గుర్రం వారి పాలెం చెందిన గుడిపూడి రమేష్ బాబు భార్య రజిత రూ 25116లు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ఎనిమిరెడ్డి వెంకటరెడ్డికి అందజేశారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎనిమిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ అమ్మవారి ఆలయానికి సహకరించిన భక్తులకు వారి కుటుంబ సభ్యులకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు పిడికిటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



పెరిగిన చికెన్ ధరలు

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు పట్టణంలో ఆదివారం చికెన్ దుకాణాలు కొనుగోలు దారులతో కితకిట్లాడుతూ కనిపించాయి. చికెన్ ధరలు కూడా ఆకాశాన్ని అంటాయి. కేజీ చికెన్ ధర రూ280 మార్కెట్లో పలికింది. స్కిన్ లెస్ చికెన్ అయితే కేజీ 300 రూపాయలు వంతెన ఇక్కడ అమ్మారు. చికెన్ ధర ఆకాశాన్ని అంటినప్పటికీ కొనుగోలు దారులు ఎగబడ్డం కనిపించింది. పట్టణంలోని ఏ చికెన్ దుకాణం వద్ద చూసిన జనం కిటకిటలాడుతూ కనిపించారు. ఇందుకు కారణం ఈ నెల 13వ తేదీ అసెంబ్లీ ,పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో తెలుగుదేశం ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ప్రజలకు పెద్ద ఎత్తున డబ్బులు పంపిణీ చేశారు. చేతులోకి ఓట్ల డబ్బులు రావడంతో చికెను, మటను కొనుగోలు చేయడానికి దుకాణాల వద్ద క్యూ కట్టారు. ప్రజల రాక తో వ్యాపారస్తులు కూడా ధరలు ఒక్కసారిగా పెంచి వేయడం కనిపించింది. కొనుగోలుకు మాత్రం ప్రజలు ఏమాత్రం వెనకాడలేదు.



గణనీయంగా తగ్గిన మామిడి దిగుబడులు

అవస్థల్లో రైతులు

గుడ్లూరు-ప్రజాశక్తి

మామిడి మార్కెట్లో ధరలు ఆశాజనకంగా ఉన్న ఈ ఏడాది మామిడి దిగుబడులు గణనీయంగా తగ్గిపోవడంతో రైతులు దిక్కు తోచని స్థితిలో పడిపోయారు. మండలంలో సుమారు 12 వేల ఎకరాలకు పైగా మామిడి సాగులో ఉంది బంగినపల్లి చెరుకు రసాలు బెంగుళూరు పునారస తీయమామిడి నీలం తదితర రకాల మామిడి కాయలు సాగు చేస్తున్నారు. మండలంలో పండే మామిడి కాయలకి కర్ణాటక చెన్నయ్, బెంగుళూరు, హైదరాబాద్ నెల్లూరు ఒంగోలు విజయవాడ తదితర పట్టణాలకి ఎగుమతి చేస్తారు. గతేడాది టన్ను బంగినపల్లి మామిడి రూ.30 నుంచి రూ.40 వేలు ఉండగా ఈ ఏడాది రూ.70 నుంచి రూ.80 వేలకి ధర ఎగబాకింది. సరైన వర్షాలు కురవనందున పోత ఆలస్యంగా మొదలైంది. పిండి దశలో ఉండగానే తెగుళ్ళ ప్రారంభం కావడంతో ఎన్ని మందులు పిచికారి చేసినా ఫలితం కనిపించ లేకుండా పోయింది. దీంతో దిగుబడులు తగ్గిపోయాయి. మేలో





పురుగు మందును స్ప్రే చేస్తున్న దృశ్యం

మార్కెట్లోకి విస్తరంగా మామిడికాయలు రావలసి ఉండగా అరకొరగా వచ్చాయి ఎండ తీవ్రత కూడా పెరగడంతో మామిడికాయలు తగిన పక్కవానికి రాలేకపోయాయి మే చివరి నాటికి జూన్ మొదటి వారంలో మామిడి కాయలు మార్కెట్లోకి పూర్తిస్థాయిలో వస్తాయి. మామిడి మార్కెట్లో బంగినపల్లి మామిడి కాయలకి విపరీతమైన గిరాకీ రావడంతో కొంతమంది మామిడి సాగు రైతులు కవులు రైతులు పక్కవానికి వచ్చిన మామిడి కాయల్ని మార్కెట్లకి తరలిస్తున్నారు. ఎకరం మామిడి తోటలో ఎనిమిది నుంచి పది టన్నులు కాయలు దిగుబడి రావాల్సి ఉండగా కేవలం 3 నుంచి 4 టన్నులు మాత్రమే దిగుబడులు వస్తున్నాయి. సగం దిగుబడులు తగ్గిపోవడంతో పెట్టుబడులు కూడా వచ్చే అవకాశం లేనట్లు కౌలు రైతులు చెబుతున్నారు దిగుబడులు తగ్గినందునే మామిడికి ధర విపరీతంగా పెరిగినట్లు కౌలు రైతులు చెబుతున్నారు నూటికి నలభై శాతం మామిడి తోటలోని మామిడికాయలు కాసాయి మిగతా 60 శాతం మామిడి తోటలో అరకొరగా దిగుబడులు వస్తున్నట్లు చెబుతున్నారు. మామిడికాయల ధరలు జూన్‌లో కూడా నిలకడగా ఉంటే పెట్టుబడుల తోటి కొద్ది లాభాలు కూడా వచ్చే అవకాశం ఉన్నట్లు పలువురు మామిడి రైతులు తెలిపారు ప్రస్తుతం మార్కెట్లో మామిడి ధరలు విపరీతంగా పెరిగినందున సామాన్య ప్రజలు మామిడికాయలు కొని తినే పరిస్థితి లేదని తెలియజేశారు.



పోలింగ్‌కి సర్వం సిద్ధం.

ప్రజాశక్తి-కావలి

నేడు జరగనున్న కావలి అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధం చేశామని కావలి రిటర్నింగ్ అధికారి, ఆర్‌డిఒ శీనా నాయక్ తెలిపారు. ఆదివారం స్థానిక విట్స్ కళాశాలలో అయన మీడియా తో మాట్లాడుతూ నియోజకవర్గంలోని 2,38,565 ఓటర్లకు గాను 314పోలింగ్ కేంద్రాలున్నా యన్నారు. అందుకు గాను 2,336 మంది సిబ్బంది పోలింగ్ నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేసుకున్నారన్నారు. వారిలో 747 పిఒలు, ఎపిఒలు 1484 మంది, ఓ.పి.ఓ.లు, వారిపై 105 మంది మైక్రో అబ్జర్వర్లు ఉన్నారన్నారు. నియోజకవర్గాన్ని 39 సెక్టార్లుగా విభజించామన్నారు. వారందరికీ, ఎన్నికల విధుల కోసం కావాల్సిన సామగ్రి ఈ.వి.ఎం.లు, అందజేశామన్నారు. వారికీ రూట్లు వారీగా బస్సులు కేటాయించామని తెలిపారు. వారికి కావాల్సిన అన్ని సౌకర్యాలు సమాకూర్చి, వారి, వారి వాహనాలలో పోలింగ్ కేంద్రాలకు పంపామని తెలిపారు.

ప్రజలకు అందుబాటులో ఫ్యూజ్ ఆఫ్ కాల్

-నగర ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఏ.సోమశేఖర్ రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రజలకు అందుబాటులో ఫ్యూజ్ ఆఫ్ కాల్ ఆఫీసులున్నాయని నగర ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఏ.సోమశేఖర్ రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక విద్యుత్ భవన్‌లోని తన ఛాంబర్ లో ఆయన మాట్లాడుతూ నగర పరిధిలోని విద్యుత్ వినియోగ దారుల సౌల భ్యం కోసం అందు బాటులో 12 ఫ్యూజ్ ఆఫ్ కాల్ ఆఫీసులు ఉన్నాయని తెలిపారు. నగరం లోని డివిజన్లలో ఏవైనా విద్యుత్ అంతరా యం కలిగినప్పుడు ప్రజలు ఫోన్ చేయాల్సిన ఫ్యూజ్ ఆఫ్ కాల్ నెంబర్లు ఏరియాల వారిగా తెలియజేస్తున్నామని తెలిపారు.ఏ. కె.నగర్ సెక్షన్ 9490615250 ఈ సెక్షన్ కు సంబంధించిన ప్రాంతాలు ఆటోనగర్, టీచర్స్ కాలనీ, జ్యోతి నగర్, త్యాగరాజనగర్, వేదాయపాలెం గేట్ రోడ్డు, వెంకట్ రెడ్డి నగర్,చైతన్యపురి కాలనీ,వుడ్ కాంప్లెక్స్, డ్రైవర్స్ కాలనీ, విక్రమ్ నగర్, పోలీస్ కాలనీ, రెవెన్యూ కాలనీ, గాయత్రీ నగర్, న్యూ మిలిటరీ కాలనీ, చైతన్యపురి కాలనీ, సావిత్రి నగర్, గాయత్రీ నగర్, చంద్రమౌళి నగర్, టైలర్స్ కాలనీ, ఎన్జీవో కాలనీ, పోస్టల్ కాలనీ, బి.వి.నగర్ సెక్షన్ 9491044672 ఈ సెక్షన్ కు సంబంధించిన ప్రాంతాలు బి.వి.నగర్, ఆర్టీవో ఆఫీస్ ఏరియా ,రాజు కాంప్లెక్స్, కళ్యాణ్ నగర్ ,అశోక్ నగర్, ఉమారెడ్డి గుంట, వనంతోపు, రవీంద్ర నగర్ ,మాగుంట లేఔట్, లెక్చరర్స్ కాలనీ,కింగ్ స్కోర్ ఏవెన్యూ,స్టీల్ ఫ్యాక్టరీ సెంటర్, పడారుపల్లి, సుందరయ్య కాలనీ, చలపతి నగర్, మారుతి లేఅవుట్, ఆటోనగర్ కాలనీ ,మాస్టర్స్ కాలనీ, బాబు జగ్జీవన్ రావు కాలనీ, ఓల్డ్ వేదాయపాలెం, జనశక్తి నగర్, సప్తగిరి లేఔట్,స్నేహ నగర్, గంగోత్రి నగర్, నక్కలగుంట, సంఘమిత్ర స్కూల్ ఏరియా, బిజెపి ఆఫీస్ సెంటర్, నందనం కాలనీ,కావేరీ ఏవెన్యూ, బ్యాంక్ కాలనీ, అనగుంట, ప్రసాద్ రెవెన్యూ.ఇండస్ట్రియల్ ఎస్టేట్ సెక్షన్ 9490615251 ఈ సెక్షన్ కు సంబంధించిన ప్రాంతాలు ఉన్నాయని తెలిపారు.

ఏ ఏరియా కు సంబంధించిన వినియోగదారులైనా

ఏపి ఎస్ పి డి సి ఎల్ టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు కాల్ చేసి పిర్యాదు నమోదు చేయవచ్చని, వాట్సప్ నెంబర్ 9133331912 కు పిర్యాదు చేయవచ్చని తెలిపారు. పైన తెలిపిన అన్ని నెంబర్ లు కూడ 24 గంటలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. మీ కరెంట్ బిల్లు లో కిందభాగాన సంబంధిత ఏ. ఈ. ఫోన్ నెంబర్ కూడా ఉంటుందని తెలిపారు.



మాట్లాడుతున్నఇఇ

ఎన్నికలకు సర్వం సిద్ధం

ప్రజాశక్తి-కోవూరు

కొడవలూరు మండలంలోని పోలింగ్ స్టేషన్లకు ఎన్నికల అధికారులు చేరారు. పి ఓ, ఏ పీ ఓ, ఓ పి ఓ లు ఈవీఎంలను తీసుకొని సంబంధిత ప్రొఫార్మాలతో పటిష్ట పోలీసు బందోబస్తుతో పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. వేకువజాము నుంచే ఈ విఎంలను సిద్ధం చేసి సకాలంలో ఎన్నికల ప్రక్రియ ప్రారంభయ్యేందుకు తగిన ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఆర్ఓ సేతు మాధవన్ పలు పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు.



పోలింగ్ కేంద్రాలకు విద్యుత్ సరఫరా నిరంతరం

ప్రజాశక్తి నెల్లూరు

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలకు నిరాటంకంగా విద్యుత్ సరఫరా చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టామని ఎస్ఇ వి.విజయన్ పేర్కొన్నారు. ఆదివారం వెంకటేశ్వర పురం పాలిటెక్నిక్ కాలేజీలో కోవూరు నియోజకవర్గం డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌కు విద్యుత్ సరఫరా ఎలా ఉందో తనిఖీలు చేపట్టారు. ఈ ఆయన వెంట డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఇ. మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలలోని అని పోలింగ్ కేంద్రాలలో మా సిబ్బంది ఫోన్ నెంబర్ సంబంధిత అసిస్టెంట్ ఇంజినీర్ ఫోన్ నెంబర్ లను డిస్ ప్లే చేశామన్నారు. పోలింగ్ కేంద్రాలకు విద్యుత్ సరఫరాను 24 గంటల పాటు మానిటరింగ్ చేస్తు ఉంటామన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి చిన్న సమస్య ఉన్న ఆ నియోజకవర్గంలో కాల్ సెంటర్స్ కు ఫోన్ చేసి సమాచారం అంద జేయాలన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోండి



ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి-కోవూరు

సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌కు పటిష్ట ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ పేర్కొన్నారు. సోమవారం జిల్లావ్యాప్తంగా పోలింగ్ ప్రక్రియ జరగనున్న నేపథ్యంలో ఆదివారం ఎన్నికల సామగ్రి అందించే డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. సర్వేపల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి వెంకటాచలం సమీపంలోని క్యూబా ఇంజినీరింగ్ కళాశాల, నెల్లూరు రూరల్, సిటీ నియోజకవర్గాలకు సంబంధించి కనుపర్తిపాడు లోని ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాల, కోవూరు నియోజకవర్గా నికి సంబంధించి వెంకటేశ్వరపురం పాలిటెక్నిక్ కళాశాల, ఆత్మకూరుకు సంబంధించి ఆంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఈవీఎంలు, పోలింగ్ మెటీరియల్ ఎన్నికల సిబ్బందికి అందజేసే డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఎన్నికల సిబ్బందికి అందజేస్తున్న ఈవీఎంలు, పోలింగ్ సామాగ్రిని కేటాయించే ప్రక్రియను నిశితంగా పరిశీలించారు. ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఎన్నికల ప్రక్రియను పూర్తిచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట సర్వేపల్లి రిటర్నింగ్ అధికారి చిన్న ఓబులేసు, నెల్లూరుసిటీ రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్, కోవూరు ఆర్వో సేదు మాధవన్, ఆత్మకూరు ఆర్వో మధులత తదితరులున్నారు.

ప్రజాశక్తి-కోవూరు

బుచ్చిరెడ్డిపాలెం సర్కిల్ పరిధిలోని ప్రజలు మీ ఓటును నిర్భయంగా భయపడకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని సిఐ హైమారావు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆదివారం బుచ్చి సర్కిల్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బుచ్చిరెడ్డిపాలెం సర్కిల్ పరిధిలోనీ అన్నీ పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ఠమైన భద్రత ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎవరూ గుంపులు గుంపులుగా తిరగరాదన్నారు. పోలింగ్ కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు అనుమతి లేదు,ఓటర్లు ఎవరూ ఫోన్లు తీసుకురాకూడదన్నారు. ఓటర్లు పోలింగ్. సిబ్బందికి, పోలీస్ లకు సహకరించాలన్నారు.ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. 12 రకాల గుర్తింపు కార్డులతోఓటు హక్కు వినియోగిం చుకోవచ్చని తెలిపారు. ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వేయవచ్చని విజ్ఞప్తి చేశారు.



మాట్లాడుతున్న సిఐ



ప్రజాశక్తి
www.prajasakti.com
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా
సోమవారం 13 మే 2024

ఉపయోగం లేని బస్‌షెల్టర్లు

- షెల్టర్లు లేక ప్రయాణికుల ఇబ్బందులు
- చోద్యం చూస్తున్న అధికారులు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండల కేంద్రంలోని నాలుగు రోడ్ల కూడలిలో నెల్లూరు -ముంబై జాతీయ రహదారి 65కు సంబంధించిన అధికారులు రోడ్ల నిర్మాణం జరిగే సమయంలో అడ్డగోలుగా వ్యవహరించారు. గ్రామాల పేర్లు తప్పులే కాకుండా, బస్‌షెల్టర్ల నిర్మాణంలోనూ ఏకపక్షంగా వ్యవహరించారు. అప్పట్లో జాతీయ రహదారిని పర్యవేక్షించే అధికారులు పట్టించుకోలేదు. ఫలితంగా బస్టాండ్‌కు దూరంగా నిర్మించిన బస్‌షెల్టర్ ప్రయాణికులకు ఉపయోగం లేకుండా పోయింది. నాలుగు రోడ్ల కూడలిలో జాతీయ రహదారికి ఇరువైపుల ఉన్న దుకాణాల ముందు నిల్చోవాల్సి వస్తుంది.



బస్ షెల్టర్ లేని ప్రాంతం...



అవసరం లేని చోట షెల్టర్ నిర్మించి ఉన్న దృశ్యం

బస్సులు నిలిచే ప్రదేశంలో షెల్టర్ నిర్మించలేదు. ఈ జాతీయ రహదారిపై దూర ప్రాంతాలకు ప్రతి అరగంటకు బస్సులు, భారీ వాహనాలు ప్రయాణిస్తుంటాయి. దూరప్రాంతాల నుండి అర్ధరాత్రి బస్సు దిగిన ప్రయాణికులు ఉండేందుకు బస్‌షెల్టర్ లేక అవస్థలు పడుతున్నారు. మండలం నాలుగు వైపుల నుండి దూర ప్రాంతాలకు వెళ్లేందుకు ప్రయాణికులు అధిక సంఖ్యలో వస్తుంటారు. జాతీయ రహదారివెంట మండల కార్యాలయాలు కస్తూర్భాగాంధీ బాలికల విద్యాలయాలున్నాయి. దూర ప్రాంతాల నుండిబస్సు దిగిన ప్రయాణికులు ఎండలో గెలవాల్సిందే. వర్షం వచ్చిన తడవక తప్పదు. ఎండకు వానకు ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారు. పదుల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగించే మర్రిపాడులో బస్ షెల్టర్ అవసరమైన ప్రదేశంలో ఎందుకు లేదనేది ప్రతిఒక్కరి నోట వినిపించే మాట. జాతీయ రహదారి అధికారులు తప్పిదాలతో బ్రాహ్మణపల్లి, కదిరినాయుడు పల్లి, డిసిపల్లి, పొంగూరు కండ్రిక ప్రాంతాలలో బస్టాండ్‌కు దూరంగా బస్‌షెల్టర్‌లు నిర్మించారు. కానీ ఏ ఒక్కరికీ ఉపయోగపడడం లేదు.

గుంతలమయంగా రోడ్లు

ప్రజాశక్తి-విడవలూరు

మండల పరిధిలోని ముదివర్తి, వావిళ్ల, విడవలూరు తదితర ప్రాంతాలలో రోడ్లు గుంతల మయంగా మారాయి. ప్రతినిత్యం వందలాదిమంది ప్రయాణికులు విద్యార్థులు రోడ్లు మరమ్మతులు చేయించకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. నాయకులు రోడ్లకు మరమ్మతులు చేయిస్తామని ఎన్నిసార్లు చెప్పినా ఎన్నికలలో ఎన్నికల కోడ్ వచ్చేసరికి ప్రయోజనం లేకుండా పోయింది. చిన్నపాటి వర్షానికి రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. ఎక్కడ ఇటువంటి ప్రమాదాలు చోటుచేసుకుంటాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం ఈ రోడ్లపై వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుండడంతో, మోటార్ సైకిల్ వాహనదారులు నిత్యం ఈ రోడ్లపై పడి ఆసుపత్రిలో ఫాలో అవుతున్నారు. ఎక్కడ చూసినా రోడ్లు గుంతలమయంగా మారాయి.



గుంతలతో దెబ్బతిన్న రోడ్డు

అధికారులు స్పందించి ఈ రోడ్లకు కనీసం మరమ్మతులు చేయించాల్సిందిగా గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఉన్నత అధికారులు రోడ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని వారు కోరుకుంటున్నారు.

తాగునీటి సరఫరాపై నిర్లక్ష్యం

ప్రజాశక్తి-టిపిగూడూరు



ప్రజలకు ప్రభుత్వం అందించాల్సిన మౌలిక వసతులు తాగునీరు, ఆరోగ్యం, పారిశుధ్యం. వీటిలో అత్యంత ప్రాధాన్యత తాగునీటి సరఫరా. అయితే తాగునీటిని సరఫరా చేసే విషయంలో అధికారులు అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరి కారణంగా ఓ పంచాయతీలోని సుమారు వెయ్యి కుటుంబాల ప్రజలు దాహార్తితో అల్లల్లాడుతున్న వైనమిది. వివరాల్లోకి వెళితే... తోటపల్లిగూడూరు మండలం ఇస్కపాలెం పంచాయతీలో గత నెల రోజుల నుంచి తాగునీటి సరఫరా నిలిచిపోయింది. దాంతో నీటికోసం గ్రామస్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు వర్ణనాతీతంగా మారాయి. తాగు నీటి ఎద్దడి గురించి గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లారు. తాగునీటి సమస్యపై తక్షణమే స్పందించాల్సిన కార్యదర్శి అందుకు భిన్నంగా అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాకముందు వరకు పుష్కలంగా విడుదలైన తాగునీరు అనంతరం నిలిచిపోవడం గమనార్హం. ఇది తాగునీటిని సరఫరా చేసే విషయంలో అధికారులు అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిలు వెత్తు నిదర్శనం. ఎన్నికల నోటిఫికేషన్ నేపథ్యంలో పరిపాలన ప్రజాప్రతి నిధుల చేతిలో నుంచి అధికారుల చేతుల్లోకి వెళ్లింది. అప్పటి నుంచి తా గునీటి విడుదలకు అంతరాయం ఏర్పడడం గమణార్హం. ఓ వైపు మండుతున్న ఎండలు, మరో వైపు తాగునీటి ఎద్దడి వెరసి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకొని తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఇస్కపాలెం పంచాయతీ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



తనిఖీలు నిర్వహిస్తున్న ఎస్‌పి ఆరీఫ్‌హాఫీజ్

ఎన్నికల నిర్వహణకు బందోబస్తు

ప్రజాశక్తి-ఉదయగిరి

సోమవారం జరగనున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలనే లక్ష్యంతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్‌పి ఆరిఫ్ హాఫీజ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఉదయగిరిలో జరుగుతున్న ఈవిఎంలు పలు ఎన్నికల సామగ్రి పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సాధించామన్నారు. పోలీసులసే పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని ప్రతి ఓటర్ తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా అందరూ సహకరించాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల అధికారి రాజా రమేష్ ప్రేమ్ కుమార్, సిఐ గిరిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.



'బెండ'సాగుపై రైతులకు సూచనలు

- యువ శాస్త్రవేత్త సి.భార్గవ్‌రామిరెడ్డి

ప్రజాశక్తి-మర్రిపాడు

తిరుపతి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం యువ శాస్త్రవేత్త డాక్టర్ సి.భార్గవ్ రామిరెడ్డి తన స్వగ్రామం పిఎన్‌పల్లిలో బెండసాగుపై రైతులతో ముచ్చటించారు. బెండకు మార్కెట్‌లో ఎల్లప్పుడూ స్థిరమైన ధరలు ఉండడం వల్ల చాలామంది రైతులు సాగు చేయడానికి ముందుకు వస్తున్నారన్నారు. దానిలో యాజమాన్య పద్ధతులు, సస్యరక్షణ చర్యలు పాటిస్తే ఎకరానికి 10 నుండి 12టన్నుల దిగుబడి సాధించవచ్చన్నారు. సాగులో పాటించాల్సిన మెళకువలు, సస్యరక్షణ గురించి వివరించారు.

అనుకూలమైన నేలలు..

ఉదజని సూచిక 6.0 నుండి 6.8 వరకు ఉండే నేలలు బెండ సాగుకు అనుకూలంగా ఉంటాయన్నారు. సేంద్రియ పదార్థాలు సమద్ధిగా ఉన్న వదులైన, మెత్తని, ఆరిన ఇసుక నేలల్లో సారవంతమైన ఒండ్రు నేలలు, తేలికపాటి నల్లరేగడి నేలల్లో అధిక దిగుబడి వస్తుందని పేర్కొన్నారు. పంట వేసే ముందు భూసార, నీటి పరీక్షలు ముఖ్యమన్నారు.

విత్తన శుద్ధి..

కిలో బెండ విత్తనాలను 15 గ్రాముల ఇమిడా క్లోప్రిడ్, 10గ్రాముల ట్రై కోడెర్మాతో విత్తన శుద్ధి చేయాలన్నారు. విత్తనం నాటడానికి 24గంటల ముందు ట్రైకోడెర్మా ఎస్‌పిపి4-10 గ్రాములు, సూడామొనాస్ ఎస్‌పి 10గ్రాములను సమపాళ్లలో కలుపుకొని విత్తన శుద్ధి చేసిన తర్వాత రాత్రంతా తడి ఆరిన మరుసటి రోజు విత్తు కోవాలని రైతులకు సూచించారు.

నేల తయారీలో వాడాల్సిన ఎరువులు

హైబ్రీడ్ రకాలు ఎకరానికి కిలో చొప్పున, సాధారణ రకాలైతే ఎకరానికి రెండు నుండి మూడు కిలోలు కావాలి. విత్తనం విత్తే ముందు భూమిని ఐదుసార్లు దున్నాలి. ఆఖరి దుక్కిలో ఎకరానికి ఎనిమిది నుండి పది టన్నుల పశువుల ఎరువు 30కిలోల భాస్వరం



సాగులోని బెండకాయ పంట

పొటాష్ వేయాలని, సాల్ల మధ్య 60 సెంటీ మీటర్లు, మొక్కల మధ్య 30 సెంటీ మీటర్లు దూరం ఉండేలా విత్తుకోవాలి. విత్తిన తర్వాత, మళ్లీ నాలుగోరోజు తడి ఇవ్వాలన్నారు. పాదుకు ఒక మొలక ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

కలుపు నివారణ చర్యలు

విత్తనాలు వేసిన రెండు వారాలకు కలుపు నియంత్రణ చర్యలు చేపట్టాలని, తోట పూర్తిగా పెరిగే వరకు మొక్కల వద్ద మట్టిని పారతో ఎగదోయాలి. కలుపు సమస్య ఎక్కువగా ఉన్నట్లయితే 100లీటర్ల నీటిలో 500 మిల్లీ లీటర్ల నీటిలో పిండి మిథాలిన్ కలిపి విత్తనం నాటిన మరుసటి రోజు నేలపై పిచికారి చేయాలనీ సూచించారు. అలాగే పల్లాకు తెగులు సోకిన చెట్టు ఆకుల ఈనెలు పసుపు రంగులోకి మారి కాయలు గిడసమారి తెల్లగా మారిపోతాయన్నారు. దాని నివారణకు లీటరు నీటికి 2.5 గ్రాముల క్లోరోథలానిల్ లేదా 2.5 గ్రాముల మాంకో జెబ్ లేదా ఒక గ్రాము కార్బండజిం కలిపి పిచికారి చేయాలి. ఎండు తెగులు నివారణ కోసం లీటర్ నీటిలో మూడు గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్ ద్రావణాన్ని మొక్కల మొదళ్ల వద్ద పోయాలి. పేనుబంక తామర పురుగులు కనిపిస్తే లీటర్ నీటిలో ఎసి పేట్ లేదా రెండు మిల్లీలీటర్ల డై క్లోరో పాస్ పిచికారి చేయాలి. బెండ విత్తనాలు నాటిన 45 నుంచి 55రోజులకు కోతకు వస్తాయన్నారు.

నేడు సార్వత్రిక ఎన్నికల పోలింగ్

- పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది
- సజావుగా పోలింగ్ నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు
- జిల్లా ఎన్నికల అధికారి హరి నారాయణన్

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌కు పటిష్ట ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరినారాయణన్ పేర్కొన్నారు. సోమవారం జిల్లావ్యాప్తంగా పోలింగ్ ప్రక్రియ జరగనున్న నేపథ్యంలో ఆదివారం ఎన్నికల సామగ్రి అందించే డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ఆత్మకూరుకు సంబంధించి ఆంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఈవీఎంలు, పోలింగ్ మెటీరియల్ ఎన్నికల సిబ్బందికి అందజేసే డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఎన్నికల సిబ్బందికి అందజేస్తున్న ఈవిఎంలు, పోలింగ్ సామగ్రిని కేటాయించే ప్రక్రియను నిశితంగా పరిశీలించారు. ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఎన్నికల ప్రక్రియను పూర్తిచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్‌వెంట, ఆత్మకూరు ఆర్‌ఒ మధులత తదితరులున్నారు.

పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి

జిల్లాలోని 8 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని 2470 పోలింగ్ కేంద్రాల్లో ప్రశాంత వాతావరణంలో ఓటర్లు ఓటుహక్కు వినియోగించుకునేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. క్యూలైన్లు, తాగునీరు, టెంట్లు, కుర్చీలు మొదల్కెన సౌకర్యాలు సమకూర్చినట్లు తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనుందన్నారు. 70శాతం పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేశామని, పోలింగ్ కేంద్రాల వద్ద శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పటిష్ట పోలీసు బందోబస్తు చర్యలు చేపట్టామన్నారు.



ఏర్పాట్లపై ఆరా తీస్తున్న కలెక్టర్ ఎం.హరినారాయణన్

పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది

జిల్లాలోని 8 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి పోలింగ్ సిబ్బంది వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లారు. ఈవిఎంలు, ఎన్నికల సామగ్రితో సిబ్బంది వారికి కేటాయించిన బస్సుల్లో బయలుదేరి వెళ్లారు. పోలింగ్ సిబ్బందికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలను అధికారులు కల్పించారు. పోలింగ్ సిబ్బందికి అల్పాహారం, భోజన సౌకర్యాలకు ఇబ్బందులకు అన్ని ఏర్పాట్లు చేపట్టారు. పోలింగ్ విధుల్లో ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 20వేలమంది అధికారులు, సిబ్బంది పాల్గొంటున్నారన్నారు.

పోలింగ్ నిర్వహణకు పక్కా ఏర్పాట్లు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు జిల్లాలోని అధికార యంత్రాంగం పటిష్ట చర్యలు చేపట్టింది. జిల్లా ఎన్నికల అధికారి ఎం.హరినారాయణన్, ఎస్‌పి పోలింగ్ కేంద్రాల్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు సిబ్బందికి సూచనలు అందజేశారు. సిబ్బంది పోలింగ్ ఈవిఎంలతో పోలింగ్ కేంద్రాలకు పయనమవుతున్నారు. వాటిలో కొన్ని చిత్రాలు...



విజకేతనం చూపుతున్న పోలింగ్ సిబ్బంది





ఆత్మకూరులో పోలింగ్ కేంద్రాలకు పయనమవుతున్న సిబ్బంది



శిక్షణ కార్యక్రమంలో పోలింగ్ సిబ్బంది



బస్ ఎక్కుతున్న పోలింగ్ సిబ్బంది



అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్

నిలిచిన రాయితీ పరికరాలు

- ఈ ఏడాది విడుదల కాని యూనిట్లు
- పట్టించుకోని ప్రభుత్వం
- స్వయంగా కొనుగోలు చేయలేక రైతుల ఇబ్బందులు

ప్రజాశక్తి-మర్రిపాడు

మెట్టప్రాంతం కావడంతో భూగర్భ జలాలు కూడా అంతంత మాత్రమే. ఈ నేపథ్యంలో బిందు సేద్యం ఎంతగానో ఉపయోగ పడుతుంది. డ్రిప్పు, స్ప్రింకర్లు ఉపయోగించడం ద్వారా అన్ని మొక్కల వేళ్ల దగ్గర గొట్టాల ద్వారా చుక్కచుక్క నీరు పడుతుంది. దాంతో పొలమంత ఒకేసారి తడుస్తుంది. స్ప్రింకర్లు వాడటం వల్ల గొట్టాల ద్వారా నీటిని విరజిమ్ముతూ మొక్కలను తడుపుతుంది. నీటిని ఆదాచేసి లాభసాటి సేద్యానికి సూక్ష్మ సేద్య పరికరాలు ఎంతో దోహదపడతాయి. మండలంలో గత ప్రభుత్వ హయాంలో చాలామంది రైతులు బిందు సేద్యం వినియోగిస్తూ మిర్చి, ప్రత్తి, బొప్పాయి ఉద్యాన పంటలు పండిస్తూ అధిక దిగుబడులు సాధించే వారు. ఎక్కువ మంది రైతులు బిందు తుంపర సేద్యం పరికరాలను ఏర్పాటు చేసుకుని తక్కువ నీటితో ఎక్కువ పంటలు సాగు చేసేందుకు ప్రభుత్వం రాయితీ పథకం అమలు చేసి రైతులను ప్రోత్సహించింది. అయితే మూడేళ్లుగా ప్రభుత్వం బిందు తుంపర సేద్యం పరికరాలు నిలిపివేయడంతో ఆ వసతి ఏర్పాటు చేసుకునే అవకాశం లేకుండా పోయింది. దాంతో రైతులు పంటల సాగులో అష్టకష్టాలు పడుతున్నారు. రబీలో ఆరుతడి పంటలను సాగు చేయాలంటే బిందు తుంపర పరికరాలు అవసరం అని రైతులు చెప్పుకొచ్చారు. నీటి ఆదా తక్కువ వాలు బీడు భూములకు చాలా ఉపయోగం.



మనకు అనుకూలంగా వాడుకోవచ్చు. భూమి కోత ఉండదు. భూమిని చదును చేయాల్సిన అవసరం లేదు. అన్ని రకాల నేలలకు అనుకూలమైనది. నీటి ఆదా, తక్కువ విద్యుత్‌తో ఎక్కువ పొలానికి నీటి తడులు అందించవచ్చని రైతులు పేర్కొన్నారు. బిందు తుంపర సేద్యపరికరాలు అందుబాటులో లేకపోవడంతో నీరున్నా పంటలు పండించ లేక పోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

90 శాతం రాయితీ

గతంలో ఐదు ఎకరాల లోపు విస్తీర్ణం కలిగిన ఎస్‌సి ఎస్‌టి రైతులకు 9 శాతం రాయితీతో బిందు తుంపర సేద్య పరికరాలను ప్రభుత్వం సరఫరా చేసింది. రైతు భాగస్వామ్యంగా ఎపిఎంఐసికి చెల్లించాల్సి ఉంది. గతంలో కొందరు పరికరాల కోసం డిడిలు చెల్లించారు. అయినా పరికరాల మూడేళ్లుగా అందించలేదు. ప్రయివేటుగా సూక్ష్మసేద్య పరికరాలు పైపులు కొనుగోలు చేయాలంటే రైతులు ఆర్థికంగా చితికి పోతున్నారు. రాయితీలతో అందించే పరికరాలు వల్ల రైతులకు భారం ఉండదు. బిందు సేద్యంతో ఖర్చు తక్కువ నీటిని వృథా చేయకుండా పంటలకు తడులు పెట్టేందుకు రైతులకు పనిభారం తగ్గుతుంది. ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై బిందు తుంపర రాయితీ పరికరాలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు.

పోలింగ్ నిర్వహణకు సర్వంసిద్ధం



సంగంలో పోలింగ్ కేంద్రానికి వస్తున్న సిబ్బంది

ప్రజాశక్తి-సంగం

మండలంలోని 47 పోలింగ్ కేంద్రాల్లో 13న సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పోలింగ్ సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు చేరారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుండి పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన ఎన్నికల సామగ్రిని తీసుకుని వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు బస్సులలో చేరుకున్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలకు అవసరమైన ఏర్పాట్లను అధికారులు సిద్ధం చేస్తున్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు

సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా వరికుంటపాడు మండలంలోని 39 పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు ఓటు వేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆయా కేంద్రాలలో ఓటర్లకు ఎటువంటి అసౌక్యం లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు. పోలింగ్ సిబ్బంది ఎన్నికల సామాగ్రితో ఆదివారం సాయంత్రం కేంద్రాలకి చేరుకున్నారు. సోమవారం ఉదయం నుంచి ఎన్నికలు జరగనున్నాయి. వరికుంటపాడు మండలం లో 25,925మంది ఓటర్లు ఓటుహక్కును వినియోగించుకోనున్నారు.

ప్రజాశక్తి-వి‌డవలూరు

సార్వత్రిక ఎన్నికల్లో ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని మండల ఎన్నికల అధికారి తెలియజేశారు. మండల పరిధిలోని అన్ని పోలింగ్ బూత్‌లలో ఓటు వేసేందుకు అన్ని సదుపాయాలు బిఎల్ఒలు దగ్గరుండి సమకూర్చారని తెలిపారు. సోమవారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. అందుకు పక్కాగా ఏర్పాట్లు పూర్తయ్యాయన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి

ఎన్నికలకు హాజరయ్యే సిబ్బందికి అన్ని ఏర్పాట్లు చేశామని ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజారమేష్ ప్రేమ్‌కుమార్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో సోమ వారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకూ జరిగే ఎన్నికలను ప్రశాంతంగా ప్రజలు సహకరించాలని కోరారు. నియోజకవర్గంలో మొత్తంలో 48 సమస్యాత్మక పోలింగ్ బూత్‌లు గుర్తించామని వాటి పై ప్రత్యేక దృష్టి సవరించామన్నారు. మిగిలిన 323 బూత్ సమస్య లేనివన్నారు. ఎన్నికల విధులకు హాజరైన సిబ్బందికి అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.



మాట్లాడుతున్న ఉదయగిరి ఎన్నికల అధికారి



ఆత్మకూరులో మాతృ దినోత్సవం


ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పట్టణంలోని శ్రీ వాసవి క్లబ్ వారి ఆధ్వర్యంలో మాతృ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఆత్మకూరు పట్టణంలోని బైపాస్‌రోడ్డు ఎస్ఎస్ అపార్ట్‌మెంట్‌లో మాతృ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. వారి పిల్లలతో తల్లిదండ్రులకు కాళ్ల కడిగి పాదసేవ పూజా కార్యక్రమం నిర్వహించారు. ముందుగా తల్లిదండ్రులకు కాళ్ల ఇక్కడికి పాదసేవ వందనం చేశారు. తల్లితండ్రులను గౌరవించాలని ముఖ్యంగా తల్లి ఆశీర్వాదం పిల్లలు పొందాలని క్లబ్ నిర్వాహకులు తెలిపారు. వృద్ధులైన తల్లిదండ్రులకు మనస్థాపం కలిగించకుండా వారి కోరికల మేరకు సేవలు సేవలు చేయాలన్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.

మద్యం అక్రమ రవాణాను అరికడతాం..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు సర్కిల్ పరిధిలోని అక్రమ మద్యం రవాణాను, నిల్వలను అరికడుతామని ఆత్మకూరు సబ్ సర్కిల్ కె.రవీంద్ర అన్నారు. సెబ్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలైనప్పటి నుండి 25 రోజుల వ్యవధిలో 49 మద్యం కేసులను నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కేసులో భాగంగా 1002 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నాలుగు వాహనాలను స్వాధీనం చేసుకున్నట్ల తెలిపారు. పట్టుబడిన వాహనాలు విలువ సుమారు రెండు లక్షలు విలువ ఉంటుందని కోడ్ అమలులో ఉన్నప్పటి నుంచి 78మంది వ్యక్తులన బైండవర్ చేసినట్లు ఆయన వివరించారు. ప్రభుత్వం నిబంధనల మేరకు అక్రమ మద్యం ఎన్‌డిపిఎల్ కలిగి ఉండటం నేరమని హెచ్చరించారు.



శంకరాచార్యులు జయంతి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

శంకరాచార్యులు జయంతి వేడుకలను ఆత్మకూరు పట్టణంలోని అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర ఆలయంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. వేట శంకర జయంతిని పురస్కరించుకొని బ్రాహ్మణ బాలురకు ఉపనయనాలను చేయడం ఆనవాయితి. దాంతో ఆదివారం శంకరాచార్యులు జయంతి కావడంతో శివాలయం ప్రాంగణంలో అర్చకులు శివకుమార్ శర్మ నేతృత్వంలో విశ్వేశ్వర ఆలయంలో విశేష ద్రవ్యాలతో ఏకాదశి రుద్రాభిషేకం చేశారు. అనంతరం శంకరాచార్యుల చిత్రపటానికి పూజలు నిర్వహించారు. సరస్వతి దేవికి హోమాలు నిర్వహించారు. కార్యక్రమంలో సీమా బ్రాహ్మణ సంఘం కార్యవర్గ సభ్యులు మురళీ శర్మ, చంద్రశేఖర శర్మ, చక్రవర్తి, అపర్ణ తదితరులున్నారు.

కలుషిత మంచినీరు సరఫరా

- రంగు మారి దుర్వాసన వస్తున్న తాగునీరు - వ్యాధులొస్తాయని ప్రజలు ఆందోళన

ప్రజాశక్తి - లింగసముద్రం

రాళ్లపాడు రోళ్లపాడు రక్షిత మంచినీటి పథకం నుండి వస్తున్న నీరు రంగు మారి వాసనతో వస్తున్నాయని ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజు రక్షిత మంచినీరు గ్రామాలకు ద్వారా సరఫరా జరుగుతుంది. రక్షిత మంచినీరుని శుద్ధిచేసి గ్రామాలకు సరఫరా చేయాల్సి ఉండగా ఆ విధంగా చేయకుండా ప్రాజెక్టులో నీటిని నేరుగా గ్రామాలకు సరఫరా చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.నీటి శుద్ధి జరగకపోవడం వల్ల ఆ నీటిని వాడుకోవడానికి ఉపయోగం లేకుండా పోతుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆ రక్షిత మంచినీటి పథకం నుంచి రెండు మండలాల్లోని 36 గ్రామాలకు నీటి సరఫరా నిత్యం జరుగుతోంది. ఇంత పెద్ద సంఖ్యలో గ్రామాలకు నీటి తరపున జరుగుతున్న నీటిని శుభ్రపరచడంలో పూర్తిగా విఫలం చెందారని ప్రజలు పెదవివిరుస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ కూడా లేకపోవడంతో గుత్తేదారులు నీటిని శుద్ధి చేయకుండా సరఫరా చేస్తున్నారని చెబుతున్నారు. లింగసముద్రం పంచాయతీలోని వాకమల్ల వారిపాలెం గ్రామంలో నీరు దుర్వాసనతో వస్తున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయమై పలుసార్లు అధికారులకు దష్టికి తెచ్చిన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గతంలో కూడా నీళ్ల స్వచ్ఛంగా రావడం లేదని రంగు మారి వస్తున్నాయని జగనన్నకు చెబుదాంకు చేయడం జరిగింది.అప్పట్లో అధికారులు హడావుడిగా బ్లీచింగ్ తరలించి చేతులు దులుపుకున్నారే తప్ప ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అధికారులు స్పందించి రాళ్లపాడు రోళ్ళపాడు రక్షిత మంచి నీరుని శుద్ధి చేసి సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



దుర్వాసనతో వచ్చిన రక్షిత మంచినీరు



రంగు మారి వచ్చిన నీళ్లు



ప్రమాదకరంగా మారిన రోడ్డు

ప్రమాదకరంగా ములుమూడి - వెల్లంటి రోడ్డు

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు రూరల్ మండలంలోని ములుమూడి - వెల్లంటి రోడ్డు ప్రమాదకరంగా మారింది. గత నాలుగేళ్లుగా ఈ రోడ్డు పరిస్థితి అధ్వానంగా తయారైంది. ఎన్నో దఫాలు పత్రికల్లో, న్యూస్ ఛానల్‌లో ఈ రోడ్డుపై కథనాలు వెలువడినా రోడ్డు నిర్మాణం చేపట్టే నాయకులు, అధికారులు లేకుండా పోయారు. గత పదేళ్లుగా ఎంఎల్ఎగా ఉన్న కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి రోడ్డు నిర్మాణంపై చర్యలు తీసుకోలేదు. గతేడాది ఆ రోడ్డును జెసిబితో తవ్వించి కంకర పోశారు. అనంతరం ఆయన వైసిపికి రాజీనామాతో రూరల్ మండల ఇన్‌ఛార్జిగా బాధ్యతలు చేపట్టిన ఆదాల ప్రభాకర్‌రెడ్డి దానిని ముందుకు తీసుకుపోలేక పోయారు. అక్కడక్కడ లింక్‌లను కలిపి మరమ్మతులు చేపట్టినా ఆ రోడ్డుపై ప్రయాణించాలంటే ఆయా పరిధిలోని గ్రామాల ప్రజలు భయాంధోళనకు గురవుతున్నారు. ఎంతోమంది ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు ఆరోడ్డుపై నిత్యం ప్రయాణం సాగిస్తుంటారు. అయినా రోడ్డునిర్మాణంపై వారికి బాధ్యతే లేకుండా పోయింది..

పోలింగ్ కేంద్రాలకు తరలిన సిబ్బంది

ప్రజాశక్తి-నెల్లూరు

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని 8 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి పోలింగ్ సిబ్బంది వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లారు. ఈవిఎంలు, ఎన్నికల సామగ్రితో సిబ్బంది వారికి కేటాయించిన బస్సుల్లో బయలుదేరి వెళ్లారు. పోలింగ్ సిబ్బందికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలను అధికారులు కల్పించారు. పోలింగ్ సిబ్బందికి అల్పాహారం, భోజన సౌకర్యాలకు ఇబ్బందులకు అన్ని ఏర్పాట్లు చేపట్టారు. పోలింగ్ విధుల్లో ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 20వేలమంది అధికారులు, సిబ్బంది పాల్గొంటున్నారు.

వంతెనను నిర్మించండి సారూ..

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని పడమటి నాయుడుపల్లి, కుంటనెల్లిపాడు గ్రామ రైతులు తమ పొలాలకు వెళ్లాలంటే కేతమన్నేరు వాగు దాటి వెళ్లాలి. కానీ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కేతమన్నేరు వాగు ఉధృతంగా ప్రవహించి నడిచేదారి గుంతలమయమై నడవడానికి వీలులేకుండా నరక ప్రాయంగా మారింది. ఎద్దులు, ట్రాక్టర్ వెళ్లి సేద్యం చేసే పరిస్థితి లేదని రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. తమ పొలాల్లోకి ఎరువుల బస్తాలు ద్విచక్ర వాహనాలలో తీసుకువెళ్లడానికి వాగు దాటి వెళ్లాలంటే చాలాఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. నివాస గృహాలకు పొలాలకు మధ్యలో వాగు ఉండడంతో వాగు ఉధృతంగా ప్రవహిస్తే సేద్యం సమస్యగా మారి పొలాల్లో పంటలు పెట్టడానికి వెనుకాడుతున్నారని రైతులు పేర్కొన్నారు.

అలాగే కదిరినాయుడుపల్లి ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థులు ఇదే వాగు దాటి స్కూలుకు వెళ్లాల్సి ఉందని లేనిపక్షంలో ఐదు కిలోమీటర్ల దూరం తిరిగి పాఠశాలకు వెళ్లాలి. సైకిల్ మీద విద్యార్థులు హైవే పై స్కూల్‌కు వెళ్లడం వల్ల వేగంగా వచ్చే వాహనాలు వల్ల ఏ సమయంలో ఏమి జరుగుతుందోనని విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారు. అధికారులు ఈ సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించి అనంతపురం కుంటనెల్లిపాడు గ్రామాలకు వాహనాల రాకపోకలకు వీలుకలిగేలా తాత్కాలిక వంతెనను ఏర్పాటు చేయాలని రైతులు విద్యార్థులు కోరుతున్నారు.

ప్రజాశక్తి
సోమవారం 13 మే 2024

'దుర్గం' పర్యాటక కేంద్రంగా ఎప్పుడు మారుతుందో..?

కొండలో 150 రకాల ఔషధ మొక్కలు, వనమూలికలు

ప్రజాశక్తి-ఉదయగిరి

చారిత్రక కట్టడాలకే గాక ప్రకృతి సోయగాలకు, అమూల్య అటవీ సంపదకు నిలయం ఉదయగిరి దుర్గం.ప్రకాశం, నెల్లూరు,కడప జిల్లాల సరిహద్దు కొండలలో విస్తరించి ఉన్న ఉదయగిరి ప్రాంతంలోని అడవులు కొండలలో 150 రకాల వనమూలికలున్నాయి 1918లో డాక్టర్ కోమన్ అనే శాస్త్రవేత్త తన వైద్యబృందం ద్వారా సర్వే జరిపి కనుగొన్నారు.

అమూ ల్యంగా దొరకు ఔషధ మొక్కలు.. దుర్గం కొండ పై భుచక్రగడ్డ, మొగసిరి గడ్డ, మేక మడుసు గడ్డ, పిల్లడుగు, సరస్వతి ఆకు, తిప్పతీగ, సర్పగ్రంథి, నెమలి అడుగు, కోరుకున్న సంతానాన్ని కలిగించే 'మయూర సఖి' తదితర అమూల్య ఔషధ మొక్కలు విస్తారంగా కనిపించాయని ప్రకటించారు. గుండెజబ్బు, పక్షవాతం, కామెర్లు, పోలియో, పైత్యం జబ్బులకు ఇక్కడ దివ్య ఔషధమొక్కలు సంజీవినీకొండగా ప్రసిద్ధి. దీర్ఘకాల కేన్సర్‌వ్యాధిని నివారించే మందులు, ఎయిడ్స్ జబ్బుకు నివారిణిగా ఉపయోగ పడే మొక్కలు ఉదయగిరి కొండలలో లభిస్తాయని ప్రభుత్వ ఆయుర్వేద సలహాదారుడు బాలరాజ్ మహర్షి ప్రకటించారు. ఆయన రెండు దశాబ్దాల క్రితం ఉదయగిరి దుర్గాన్ని సందర్శించి ఇక్కడ కొండలలో లభించే ఔషధ మొక్కలను సేకరించారు. మాదాల జానకిరాం మంత్రిగాఉన్న కాలంలో ఉదయగిరి దుర్గంపై ఆయుర్వేద కళాశాల, ఆయుర్వేద ఫార్మశీ ఏర్పాటు చేయాలని యోచనతో బాలరాజు మహర్షిని ఇక్కడికి పలుమార్లు ఆయన ఆహ్వానించారు. అదే విధంగా ప్రసిద్ధ మహేష్ యోగి ఆయుర్వేద సంస్థల ప్రతినిధులు కూడా ఉదయగిరిని సందర్శించి దుర్గంలో లభించే వనమూలికల ఆధారంగా అక్కడ ఆయుర్వేద ఫార్మశీని ఏర్పాటు చేయాలని అప్పట్లో పంపిన ప్రతిపాదనలు అమలుకు నోచుకోలేదు. ఉదయగిరి దుర్గంపై మరెక్కడా లభించని వనమూలికలు కనిపించాయని వారు వెల్లడించారు. ఆయుర్వేద వైద్యం సురక్షితమైందని ఆయుష్‌ను పెంచుకోవడానికి ఆయుర్వేదం ఎంత గనో ఉపయోగపడుతుందని 189 4లో ఆయుర్వేద వైద్యశాలను నెల్లూరులో ప్రారంభించిన పి.చెంచలరావు పంతులు స్పష్టతనిచ్చారు. ఈ వైద్యశాలలో కర్నాటకకు చెందిన ఆయుర్వేద ప్రముఖులు శ్రీ అయ్యంగార్ పనిచేస్తూ జిల్లాలోని అన్ని మారుమూల కొండలలో పర్యటించి సర్వే చేపట్టారు. అప్పుడే ఉదయగిరి దుర్గంపై ఉన్న వనమూలికల సంపద గురించి ఆయన తెలుసుకున్నారు. ఇక్కడి భూగర్భ మూలికలపై, వన సంపదపై నాటి బ్రిటీష్ ప్రభుత్వం దష్టిసారించింది. అనేక పరిశోధనలు జరి పింది. ఇక్కడొక వైద్య శాలను కూడా నెల కొల్పి ఆయుర్వేద వైద్య చికిత్సలు అందించింది. ఎన్నో ప్రైవేటు సంస్థలు ఈ ప్రాంతంలో అడవులను పలు సార్లు సందర్శించి ఇక్కడ వున్న అపార ఆయుర్వేద వనమూలి కలను సద్వినియోగ పర్చుకునేందుకు ఎన్నో ప్రయ త్నాలు సాగించాయి.ప్రభుత్వం అను మతించం "పోవడంతో ఆ ప్రతిపాదనలు ఫలించలేదు





రాష్ట్ర ప్రభుత్వం రెండు దశాబ్దాల క్రితం ఇక్కడి ఆయుర్వేద మొక్కలు సంరక్షం చేందుకు చిన్న ప్రయత్నంగా దుర్గం పల్లె సమీపంలోని ఒక కొండ చుట్టూ కంచె నిర్మించి సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు. కొంత కాలం ఇక్కడి వనమూలికలు సంరక్షిం చడానికి అటవీ శాఖ ద్వారా ప్రయ త్నాలు జరిగాయి. ఉదయగిరి దుర్గాన్ని పర్యాటక కేంద్రంగా గుర్తించాలని కేంద్ర పర్యాటక మంత్రులు కిషన్ రెడ్డిని కలిసి విన్నవించటం జరిగింది. తద్వారా ఈ ప్రాంత నిరుద్యోగం,వలసల నిర్మూలన ఏకైక మార్గమని స్థానికులు కోరారు. ఈ దుర్గంను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దినప్పుడే ఉదయగిరి నియోజకవర్గం అన్ని విధాల అభివద్ధి చెందు తుందని ఈ ప్రాంత ప్రజలు తలరాతలు మారుతాయి అని ఎదురుచూస్తున్నారు. ఇటువంటి తరుణంలో జరగనున్న ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు తమవంతుగా మెట్ట ప్రాంత వలసల నివారణ నిరుద్యోగ నిర్మూలన చేసేందుకు ఉదయగిరి దుర్గాన్ని పర్యాటక కేంద్రంగా చేయాలని ఆ ప్రాంతవాసులు పలుమార్లు కోరుతున్నారు.

పోలింగ్‌కు సర్వం సిద్ధం..!

-సర్వేపల్లిలో 339 కేంద్రాలు..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

సార్వత్రిక ఎన్నికలకు అధికారులు స ర్వం సిద్ధం చేశా రు. ఈ మేరకు ఈ నె ల 13వ తేదీ ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఎన్నికల అధికారులు పో లింగ్ ప్రక్రియ నిర్వ హించనున్నారు. అయితే సమస్యా త్మక పోలింగ్ కేంద్రాల పరిధిల్లో మా త్రం సాయంత్రం 4 గంటలకు వరకు మాత్రమే పోలింగ్ ప్రక్రియ జరిగేలా ఎ న్నికల అధికారులు నిర్ణయం తీసు కొన్నారు. సర్వేపల్లి అసెంబ్లీ నియో జకవర్గం పరిధిలోకి వచ్చే తోటపల్లి గూ డూరు, ముత్తుకూరు, వెంకటాచ లం, మనుబోలు, పొద లకూరు మం డలాల్లో మొత్తం 339 కేంద్రాల్లో పో లింగ్ ప్రక్రియకు ఎన్నికల అధికారు లు సర్వం సిద్ధం చేశారు. నియోజక వర్గంలో మొత్తం 2.32 లక్షల ఓట్లు వున్నా యి. 2019 ఎన్నికల్లో వున్న 2.19 లక్షల ఓట్లకు గాను 1,89,299 (88.41 శాతం) ఓట్లు పోలయ్యా యి. ఈ మేరకు తోటపల్లిగూడూరు మండల పరిధిలోని 22 గ్రా మ పంచా యతీల లో మొత్తం 61 పోలింగ్ కేం ద్రాల్లో ప్ర జలు తమ ఓటు హక్కును వినియో గించుకొనున్నారు. సర్వేప ల్లి అసెంబ్లీ నియోజకవర్గం పై వైసీపీ, టీడీపీ (కూటమి), కాంగ్రెస్, బిఎస్పీ, స్వతంత్ర




అభ్యర్థులు పోటీలో వున్న ప్పటికి ప్రధాన పోటీ మాత్రం వైసీపీ అభ్యర్థి కాకా ణి గోవర్ధన్ రెడ్డి, టీడీపీ అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ల మధ్య మాత్రమే నెలకొంది. 2019 ఎన్నికల్లో టీడీ పీ అభ్యర్థి చంద్రమో హన్ రెడ్డిపై వైసీపీ అభ్యర్థి గోవర్ధన్ రెడ్డి 13,973 ఓట్ల మెజారిటీ సాధిం చడం జరిగింది. ఈ నెల 13వ తేదీన జరగనున్న ఎన్నికలకు అధికారులు స ర్వం సిద్ధం చేశారు. ఎటువంటి అ వాంఛనీయ సంఘటన నలకు అవకా శం లేకుండా అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

మల్లికార్జునపురంలో నగదు పట్టివేత..?

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

తోటపల్లిగూడూరు మండలంలో ఎన్నికల డబ్బు పట్టు పడింది. ఈ సంఘటనకు సంబంధించి సేకరించిన మేర కు వివరాలిలా వున్నాయి. మండలం లోని మల్లికార్జున పురం గ్రామ పంచాయతీలో తెలుగుదేశం పార్టీ కార్యక ర్తలు శనివారం అర్ధ రాత్రి ఓటర్లకు డబ్బులు పంపిణీ చే శారు. సమాచారం అందుకొన్న పోలీసులు దాడి చేశా రు. ఈ దాడిలో సుమారు ఐదు లక్షల రూపాయలను స్వాధీనం చేసుకొన్నట్లు తెలిసింది. కాగా మల్లికార్జున పురంలో డబ్బులు పట్టుబడటం తీవ్ర కలకలం రేపింది. పట్టుబడ్డ డబ్బును సీజ్ చేసినట్లు సమాచారం.కాగా ఎ న్నికల డబ్బులు పట్టుకొన్న సమాచారాన్ని రహస్యంగా వుంచడంపై పలు సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. తోటపల్లిగూడూరు మండలంలో టీడీపీ 15 వందల రూపాయలు, వైసీపీ 2 వేల రూపాయల వంతున ఓటర్లకు డబ్బులు పంపిణీ చేసినట్లు గుసగుసలు వినిపిస్తున్నా యి. ఒక్క మల్లికార్జునపురం మినహా మరే పంచాయతీలో కూడా ఎన్నికల అధికారులు దాడులు చేసిన దాఖ లాలు గానీ, డబ్బులు స్వాధీనం చేసుకొన్న దాఖలాలు లేకపోవడం గమనార్హం. దీన్ని బట్టి ఎన్నికల అక్రమాలపై అధికారులు ఏమేర చర్యలు తీసుకొన్నారో అర్ధం చేసుకోవచ్చు.



సన్మానిస్తున్న దృశ్యం

వైద్య రంగంలో నర్సులు పాత్ర ఎనలేనిది

ప్రజాశక్తి-కోవూరు

వైద్యరంగంలో నర్సులు చేస్తున్న సేవలు కొనియాడదగినవని కోవిడ్ మహమ్మారి సమయంలో ప్రాణాలిక సైతం తెగించి వారు అందించిన సేవలు చరిత్రలో నిలిచిపోయాయని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజేత తెలిపారు. కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం అంతర్జాతీయ నర్సుల దినోత్సవం పురస్కరించుకొని పెద్ది ప్రభావతి చాటిపుట్ల ఆధ్వర్యంలో పనిచేస్తున్న 15 మంది నర్సులకు మెమెంటో శాలువా బహుమతితో ఘనంగా సత్కరించి సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో పచ్చిపాల రామానాథమ్మ జిల్లా పరిషత్ బాలికోనత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి మాట్లాడుతూ. మానవత్వం సేవ నైపుణ్యం అందించిన ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతిని అంతర్జాతీయ. నర్సుల జయంతి గా.జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఆస్పత్రికి వచ్చే రంగుల పట్ల అమ్మలాంటి వారి ఆదరణ ఎవరు మరువలేరన్నారు. వైద్య రంగంలో వైద్యులు అందించే సేవల కంటే అమ్మలా రోగులను అక్కున చేర్చుకుని అందించే నర్సుల సేవలు ఎనలేనివన్నారు.. ఆసుపత్రి వైద్యులు డాక్టర్ వెంకటాచలపతి గౌడ్ మాట్లాడుతూ. మహమ్మారి సమయంలో సొంత బంధువులే రోగి దగ్గరకు రాని పరిస్థితుల్లో కూడా నర్సులు భయపడకుండా సైతం లెక్కచేయకుండా వారు అందించిన సేవలు చరిత్రలో నిలిచిపోయాయన్నారు. ప్రధానంగా తల్లి గర్భంలో నుంచి వచ్చిన శిశువును సురక్షితంగా మాతృమూర్తి వాడలకు చేర్చడంలో నర్సులు చేస్తున్న సేవలకు కొలమానం ఏదీ లేదన్నారు. గత మూడు సంవత్సరాలుగా పెద్ది ప్రభావతి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు పెద్ది మారుతి నాగార్జున, సత్యవతి, హితేష్ కుమార్, వేముల నిఖిల.చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు అంతకు ముందు నైటింగేల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో ట్రస్టు నిర్వాహకులు ఆసుపత్రి వైద్యులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న ఎస్పి

సమస్యాత్మక కేంద్రాలను పరిశీలించాం

ప్రజాశక్తి-కావలి

నేడు జరుగనున్న కావలి అసెంబ్లీ నియోజకవర్గంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించామని, తగిన బందోబస్తు ఏర్పాటు చేశామని ఎస్‌పి ఆరిఫ్ హఫీజ్ తెలిపారు.ఆదివారం ఆయన కావలి విట్స్ కళాశాల వద్దమీడియాతో మాట్లాడారు.పోలింగ్ కేంద్రాలను పరిశీలించి, కావలి డిఎస్‌పి, సిఐలను శాంతి భద్రతల పరిస్థితిని గురించి అడిగి తెలుసుకున్నామని తెలిపారు. సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. ఓటర్లు నిర్భయంగా ఓట్లు వేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



పెరిగిన పశుగ్రాసం ధరలు

ప్రజాశక్తి - లింగసముద్రం

సరైన వర్షాలు లేకపోవడం వల్ల... పంటలు పండకపోవడంతో వరిగడ్డికి భారీ గిరాకి పెరిగింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా వరిగడ్డి కొరకు పశు పోషకులు అధిక రేట్లు పెట్టి కొనుగోలు చేస్తున్నారు. మండలంలో ఉన్న అధిక గ్రామాల్లో పశువుల మేపుకొని సాగిస్తున్న వారు సంఖ్య ఎక్కువగా ఉంటుంది. రాళ్లపాడు ప్రాజెక్టు ఆయకట్టు సాగులో ఉంటే వరిగడ్డికి డిమాండ్ ఉండేది కాదు. ఏడాది ప్రాజెక్టు పరిధిలో వరి సాగు చేయకపోవడంతో ఇతర ప్రాంతాల నుండి వరిగడ్డిని తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో అక్కడ గిరాకీ పెరగడం వల్ల రేట్లు విపరీతంగా పెంచి అధిక రేట్లకు వరిగడ్డిని విక్రయిస్తున్నారు. కట్ట 80 నుండి 100 రూపాయలకు కొనుగోలు చేసి ఇంటికి తీసుకొచ్చేసరికి 120 నుండి 150 మధ్యలో రేటు పడుతుందని పశుపోషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రాజెక్టులోనికి సరైన వర్షాలు నీళ్లు రాకపోవడం వల్ల, చెరువుల్లోనికి నీరు చేరకపోవడంతో మండలంలో వరి సాగు జరగలేదు. గ్రామాలలో బోర్లను ఆసరా చేసుకుని నామమాత్రంగా వరి సాగు చేయడం జరిగింది. దీంతో వరిగడ్డికి డిమాండ్ పెరిగి అధిక రేటుకు దారితీసింది. గతంలో ఎప్పుడు లేనివిధంగా వరిగడ్డి రేట్లు భారీగా పెరిగాయని పశుపోషకులు చెప్తున్నారు. గేదెల్ని మేపుకొని జీవనం సాగిస్తున్న వారి మీద అధిక వారం పడుతుంది. పంటలు సాగు లేని ప్రాంతాల్లో ప్రభుత్వము నుండి ఆర్థిక సహాయం ప్రకటించి పశు పోషకలను ఆదుకోవాలని వారు కోరుతున్నారు..

పోలింగ్ నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు

నగర నియోజకవర్గంలో 248 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు - 21 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు

ప్రజాశక్తి-నెల్లూరు :నేటి ఉదయం నగర నియోజకవర్గంలో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకొనేందుకు ప్రభుత్వం 248 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేసింది. ఒక్కో పోలింగ్ కేంద్రంలో సరాసరి 966 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించు కొనున్నారు. నగర నియోజకవర్గ పరిధిలో 2 లక్షలా, 39 వేల 497 మంది ఓటర్లుతో జాబితాను ప్రభుత్వం సిద్ధం చేసింది. తూకుమాని మిట్ట ప్రాంతంలో 42,43, సంతపేట ప్రాంతంలో 44,45,46,47, ఆనకట్ట రోడ్డు ప్రాంతంలో 49, గిడ్డంగి వీధి ప్రాంతంలో 53, చిన్న బజారు ప్రాంతంలో 54,55 బారకాస్ ప్రాంతంలోని 81, కోనేటిమిట్ట ప్రాంతంలోని 90,వాకర్స్ రోడ్డు ప్రాంతంలోని 93,94,98,99 కోట మిట్ట ప్రాంతంలోని 107, పొగతోట ప్రాంతంలోని 114, 116,117మద్యపతివారీ విధీ ప్రాంతంలో115, పరుచూరి వారి వీధి ప్రాంతంలో159, నరుకూరు మొయిన్ రోడ్డు ప్రాంతంలోని 171,లక్ష్మీపురం ప్రాంతంలోని 172,173,174,175 జాఫర్ సాహెబ్ కాలువ ప్రాంతంలోని 176, శెట్టిగుంట రోడ్డు ప్రాంతంలోని 179,180,181,182,183, రాంనగర్ ప్రాంతంలోని 224 నెంబర్ల పోలింగ్ కేంద్రాలను మహిళా ఓటర్ల కోసం మాత్రమే ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. మిగిలిని పోలింగ్ కేంద్రాలు మహిళలు, పురుషులు కలిసి తమ ఓటు హక్క వినియోగించుకొనే విధంగా అధికారులు ఏర్పాటు చేశారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఇవే..

సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా అధికార యంత్రాంగం పక్కా ఏర్పాట్లు పూర్తి చేసింది. గతంలో ఎన్నికలు జరిగిన



సందర్భంగా ఘర్షణ వాతావరణం ఏర్పడిన, రాజకీయ పార్టీల మద్య వాదులాటలు, తోపులాటలు చోటు చేసుకున్న కొన్ని పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక కేంద్రాలుగా ప్రభుత్వం గుర్తించింది. ఆయా కేంద్రాల వద్ద గతంలో చోటు చేసుకున్న ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు గట్టి పోలీసు బంధోబస్తు ను అధికారులు ఏర్పాటు చేశారు. వెంకటేశ్వర పురం ప్రాంతంలోని గాంధీగిరిజన కాలనీ కి చెందిన 1వ నెంబరు పోలింగ్ కేంద్రం, వెంకటేశ్వరపురం ప్రాంతంలోని సాలుచింతల ప్రాంతానికి చెందిన 3వ నెంబరు పోలింగ్ కేంద్రం, ఇస్లాంపేట, అండర్ బ్రిడ్జి, వెంకటేశ్వరపురం ప్రాంతానికి చెందిన 11,14 నెంబరు పోలింగ్ కేంద్రం, సంతపేట మొయిన్ రోడ్డు, రంగనాయకులపేట, ఉప్పరపాళెం ప్రాంతాలకు చెందిన 27వ నెంబరు పోలింగ్ కేంద్రం, పొల్లురువారి వీధి, అంబేద్కర్ విగ్రహం, అరవ వీది, బంగారమ్మ దేవాలయం వీది, 3వ నగర పోలీసు స్టేషన్ ప్రాంతం, రైల్వే ఫీడర్స్ రోడ్డు, ఏబిఎం హాస్పిటల్ క్వార్టర్స్ ప్రాంతాలకు చెందిన 30 నెంబరు పోలింగ్ కేంద్రం, గిడ్డంగి వీధి ప్రాంతంలోని నారాయణరావు పేట, కుక్కలగుంట ప్రాంతానికి చెందిన 52,53 పోలింగ్ కేంద్రాలు, కోటమిట్టకు చెందిన 62వ పోలింగ్ కేంద్రం, చిన్నబజారు ప్రాంతానికి చెందిన 67 పోలింగ్ కేంద్రం, మూలాపేట ప్రాంతానికి చెందిన 88,90 పోలింగ్ కేంద్రాలు, రాజా గారీ వీధి ప్రాంతానికి చెందిన 113,114 పొగతోట ప్రాంతంలోని 116 పోలింగ్ కేంద్రం, రాంమూర్తి నగర్ ప్రాంతానికి చెందిన 118,119 10 పోలింగ్ కేంద్రాలు, ఆచారి వారీ విధీ, ముంగమూరువారి వీధి ప్రాంతానికి చెందిన 124,125 పోలింగ్ కేంద్రాలు గుర్రాలమడుగు ప్రాంతానికి చెందిన 127పోలింగ్ కేంద్రం, జాకీర్ హుస్సేన్ నగర్ ప్రాంతానికి చెందిన 136,141 పోలింగ్ కేంద్రాలు , గాండ్ల వీధి ప్రాంతానికి చెందిన 155,159 పోలింగ్ కేంద్రాలు, మసీద్ రోడ్డు ప్రాంతానికి చెందిన 162,163 పోలింగ్ కేంద్రాలు, క్రిష్ణమందిరం వీది ప్రాంతానికి చెందిన 189,192 పోలింగ్ కేంద్రాలు, ఎన్‌టిఆర్ నగర్ ప్రాంతానికి చెందిన 206,207 పోలింగ్ కేంద్రాలు, సరస్వతినగర్ ప్రాంతానికి చెందిన 212,216 పోలింగ్ కేంద్రాలు, ఆంధ్రాబ్యాంకు వీధి ప్రాంతానికి చెందిన 228 పోలింగ్ కేంద్రం, యలమంచి వారి వీధి ప్రాంతానికి చెందిన 246,247 పోలింగ్ కేంద్రాలు సమస్యాత్మకమైనవిగా అధికారులు ధృవీకరించారు. ఈ ప్రాంతాల్లో ఎటువంటి ఘర్షణలకు తావు లేకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతోపాటు తనిఖీ బృందాలను సైతం ప్రభుత్వం సిద్ధం చేసింది.

పోలింగ్‌కు సర్వం సిద్ధం

సర్వేపల్లిలో 2,31,997 ఓటర్లు - పురుష ఓటర్ల కంటే మహిళలే ఎక్కువ



వెంకటాచలంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

ప్రజాశక్తి-వెంకటాచలం

సోమవారం జరిగే సార్వత్రిక ఎన్నికలకు సర్వం సిద్ధమైంది.సర్వేపల్లి నియోజకవర్గానికి గాను వెంకటాచలం లోని క్యూబా ఇంజినీరింగ్ కళాశాలలో పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఎన్నికల సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాలకు ఎన్నికల సామగ్రిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనాల్లో పోలీసుల భద్రతతో తరలించుకు వెళ్లారు. ఈ పంపిణీ కేంద్రాన్ని ఆదివారం కలెక్టర్ హరినాయణన్ పరిశీలించారు.ఈ సందర్భంగా సిబ్బందికి,అధికారులకు తగు సలహాలు,సూచనలు అందచేశారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు 500 మంది భద్రతా సిబ్బందిని నియమించారు.2200 మందిని ఎన్నికల విధులకు కేటాయించారు. మండలంలో 55 సమస్యాత్మక కేంద్రాలను గుర్తించారు.ఈ గ్రామాల్లో అదనపు బందోబస్తును ఏర్పాటు చేశారు.నియోజకవర్గంలో 144 సెక్షన్ ను అమలు చేశారు. కాగా సర్వేపల్లి నియోజకవర్గంలో మొత్తం మంది 2,31,997 ఓటర్లు తమ ఓటును వినియోగించుకోనున్నారు.వీరిలో పురుషులు1,12,782, మహిళలు 1,19,189 ట్రాన్సజండర్స్ 26 ఉన్నారు. సెక్తార్ల పరిధిలో 29 పోలింగ్ 284 బూతుల ను అధికారులు ఏర్పాటు చేశారు.

పజాశక్తి-కందుకూరు + కందుకూరు నియోజకవర్గంలో పోలింగ్ నిర్వహించడానికి సర్వం సిద్ధమైంది. కందుకూరు టిఆర్‌అర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ వద్ద నుండి ఎన్నికల నిర్వహణ సిబ్బంది సామగ్రితో పోలింగ్ కేంద్రాలకు కదలి వెళ్లారు. నియోజకవర్గంలో 229045 ఓట్లు ఉండగా 271 పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. భారీ బందోబస్తు నిర్వహించడానికి రంగ సిద్ధమైంది. పోలింగ్ సిబ్బంది ఆర్టీసీ బస్సుల ద్వారా గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లారు. పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలు ఉండే విధంగా చూడాలని కందుకూరు సబ్ కలెక్టర్ విద్యాధరి సిబ్బందికి సూచించారు. ఎక్కడ ఎలాంటి అసౌకర్యం కలగకూడదని పోలింగ్ ప్రశాంతంగా జరగాలని సూచించారు.



కందుకూరులో సిబ్బందికి సూచనలు చేస్తున్న సబ్ కలెక్టర్ విద్యాధరి